
# స్పెషాలిటీ

కొలంపల్లి
వెంకట రామదాస్

అది సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్!

నగరంలో వున్న అతి పెద్ద ఆకాశ హర్మ్యాలలో అదీ ఒకటి.

అన్ని వ్యాధులకి ఆధునిక చికిత్సలని ఒకే చోట అందించడం దాని స్పెషాల్టీ!



హైక్లాస్ వర్గాలూ, మెడికల్ రీయింబర్స్‌మెంట్ వున్నవారికి మాత్రమే దానితో పని. ఇహ ఇతరులకు అది ఒక అందాల సౌధం మాత్రమే!

మందులకంపూ... పరిసరాల అశుభ్రత మచ్చుకైనా కనబడదక్కడ. అంతా క్రమ పద్ధతిలో టైం ప్రకారం జరిగిపోతుంటుంది. అక్కడి నర్సులు తెల్లని యూనిఫామ్‌లో చిరునవ్వులొలికిస్తూ యిటు అటు తిరుగుతూ రోగుల బంధువర్గాలకి కాస్త రిలీఫ్ కలిగిస్తున్నారు. కస్టమర్‌సర్వీసే మా ధ్యేయం అంటూ... విజిటర్స్



## తుషార్ సెక్స్ పాఠాలు

''సెక్స్‌పైన ఆసక్తి లేనివాళ్ళు ఎవరైనా వుంటారా? 17 ఏళ్ళకే నేను డేటింగ్ ప్రారంభించాను. పన్నెండేళ్ళ వయసులో నేను హాంగ్‌కాంగ్ వెళ్ళాను. అక్కడున్న సెక్స్ విశృంఖలత్వాన్ని చూసి ఆశ్చర్యమేసింది. హోటల్ రూంలో కూర్చుని సెక్స్ ఛానెల్స్ చూడవచ్చు. కాకపోతే చూసినందుకు ఎక్స్‌ట్రా బిల్లు కట్టాలి. అక్కడ హోమో సెక్స్‌వల్ క్లబ్స్ కూడా కామన్. కాని మనదేశంలో అవన్నీ కుదరవు. లెస్బియన్ అంశంపై సినిమా తీస్తేనే తట్టుకోలేరు. మనవాళ్ళు 'గర్ల్‌ఫ్రెండ్' సినిమాని అందుకే తిప్పికొట్టారు. ఏమైనా మన ఇండియన్స్ ఆలోచనా విధానంలోనే ఒకరకమైన డీసెన్సీ వుంటుంది''. ఇదీ తుషార్ సెక్స్ గోల!

కొరకు అందమైన కుర్చీలు... వారి ఎంక్వైరీలకి ఓపికతో సమాధానమిచ్చే రిసెప్షనిస్ట్... అవసరానికి మందులషాపు... టెస్టులకి లాబ్స్... తినడానికి రెస్టారెంట్... ఇలా అన్ని సౌకర్యాలు ఒకే ప్రాంగణంలో వున్నాయక్కడ.

డాక్టర్ శివప్రసాద్, కాంటెసా కారు దిగి హాస్పిటల్‌లోకి అడుగుపెట్టాడు.

అతన్ని చూసి ఒకరి తరువాత ఒకరు గుడ్ మార్నింగ్ చెబుతూ అక్కడి డాక్టర్స్, నర్సులు, వార్డుబాయ్స్ చిరునవ్వుతో పలకరించసాగారు. వారందరికి చిరుదరహాసంతో తిరిగి విష్ చేస్తూ తన రూమ్ వైపు దారి తీసాడు.

'డాక్టర్ శివప్రసాద్, ఎం.ఎస్. జనరల్ ఫిజీషియన్ అండ్ సర్జన్' అన్న నేమ్ ప్లేట్ అందమైన అక్షరాలతో గోడకి అతికించబడి వుంది.

''గుడ్‌మార్నింగ్ డాక్టర్'' విష్ చేసాడు జూనియర్ డాక్టర్ శ్యామ్. అతడు శివప్రసాద్ అసిస్టెంట్.

''గుడ్‌మార్నింగ్ శ్యామ్...''! వాటీజ్ అవర్ షెడ్యూల్ టు డే? అడిగాడు శివప్రసాద్.

''సార్! ఫస్ట్ అవర్ అవుట్ పేషెంట్స్ చెకప్... తరువాత పేషెంట్ 202... అదే కాలిన గాయాలతో అడ్మిటైనతని అబ్జర్వేషన్... ట్వెల్వో క్లాక్ పేషెంట్ 203 అపెండిసైటిస్ ఆపరేషన్...'' ఇలా చెప్పుకుంటూ పోయాడు శ్యామ్.

ఒక గంట అవుట్ పేషెంట్స్‌ని తీరిగ్గా చూసి, టెస్టుల సిఫార్సులూ, మందుల వాడకానికి చీటీలు వారి చేతుల్లో పెట్టి ఒక్కొక్కరిని పంపాడు.

తరువాత పేషెంట్ 202 రూమ్ కేసి కదిలాడు శివప్రసాద్. యాభైశాతం కాలిన గాయాలతో బాధపడుతున్న పేషెంటునీ, అతని రిపోర్ట్స్‌ని క్షుణ్ణంగా పరిశీలించాడు.

''లుక్, మిస్టర్ శ్యామ్! హీ ఈజ్ స్టిల్ ఇన్ డేంజరస్ కండిషన్, ఈ యింజక్షన్స్ యిస్తూ ఈ అయింట్మెంట్స్ వాడండి'' అంటూ పేడ్ మీద మందులు రాసిచ్చాడు శ్యామ్‌కి.

కాసేపటికి పేషంట్ 203 ఆపరేషన్‌కి అంతా సిద్ధమని కబురొచ్చింది. శివప్రసాద్ ఆపరేషన్ థియేటర్ వైపు నడిచాడు.

ఆపరేషన్ చకచకా చేస్తున్నాడు శివప్రసాద్. మారు మాట్లాడకుండా జూనియర్, నర్సులు అతనికి కావలసినవి అందిస్తూ సహకరిస్తున్నారు.

ఇంతలో శివప్రసాద్ సెల్‌ఫోన్ మోగింది. జేబులోని సెల్‌ఫోన్ తీసి కాల్ రిసీవ్ చేసుకున్నాడు. అతడు ఊఁ... ఊఁ... అంటూ మాత్రమే సమాధానమిస్తూ కాల్‌ని పూర్తి చేసాడు. తిరిగి ఆపరేషన్‌లో నిమగ్నమైపోయాడు. ఫోన్ కాల్ ప్రభావం అతని మొహంలో స్పష్టంగా కనిపిస్తున్నది. మరో పదిహేను నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేసాడు.

ఆపరేషన్ ముగించి, థియేటర్ నుండి హడావిడిగా బయటపడ్డాడు శివప్రసాద్.

''మిస్టర్ శ్యామ్! ఐ హేవే వెరీ అర్జంట్ కేస్ వెయిటింగ్ ఇన్ ఎనదర్ హాస్పిటల్. ఐయామ్ లీవింగ్ నౌ. ప్లీజ్ టేక్ కేర్ ద థింగ్స్ హియర్...'' అంటూ హడావిడిగా బయటకి నడిచారు శివప్రసాద్.

''ఒ.కె.సార్! యుకెన్ కేరీ ఆన్...'' అన్నాడు

శ్యామ్. అతనికి యివన్నీ మామూలే. ఏదో అర్జెంట్ కేస్ తగలడం, వెంటనే వెళ్లిపోవడం అక్కడి సీనియర్ డాక్టర్స్‌కి అలవాటే.

***

''ఐయామ్ డాక్టర్ శివప్రసాద్....'' షేక్ హాండ్ యిస్తూ అన్నాడు శివప్రసాద్.

''నైస్ టు మీట్ యూ... బైద బై ఐ యామ్ శ్రీనివాస్.... వాటెకెన్ ఐ డూ ఫర్ యూ....'' తనని పరిచయం చేసుకున్నాడు, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్.

''యస్... ఇన్‌స్పెక్టర్....''

''సెల్‌ఫోన్ మహా అయితే ఐదో, పదో వేలుంటుంది... దాని కోసం మీ అమూల్యమైన టైం....''

''అర్థమైంది ఇన్‌స్పెక్టర్... మీ డౌటు అర్థమైంది.. అది మామూలు సెల్‌ఫోన్ కాదు... అమెరికా నుండి నా ఫ్రెండ్ పంపిన అమూల్యమైన కానుక. అందులో డిజిటల్ కెమెరా.... పీ.సి... వున్నాయి. దాని ఖరీదు లక్షపైనే... దాని సైజు జస్ట్ మ్యాచ్ బాక్సంత...'' సెల్‌ఫోన్ ఘనతని గలగల వినిపించాడు శివప్రసాద్.

''ఓ..... ఐసీ... ప్లీజ్ గీవ్ రిటన్ కంప్లైంట్... వుయి విల్ యిన్వెస్టిగేట్..''

''యింతకి ఎప్పుడు, ఎక్కడ పోయిందా ఫోన్...?''

''ఎక్కడపోయిందో తెలీదు, మధ్యాహ్నం వరకు నా దగ్గరే వుంది.''

''ఎవరి మీదైనా మీకు అనుమానం వుందా...?''

''ఫలానా అని అంటూ లేదుగానీ... మా లోయర్ లెవల్ స్టేఫ్ ఎవరైనా కొట్టేసారేమోనని అనుమానం....''

''మీ పోయిన సెల్‌నెంబర్‌కి ట్రై చేసి చూసారా...?''

''ఆ.. అదీ చూసాను.. రింగ్ టోన్ వస్తున్నది కానీ రెస్పాన్స్ లేదు....''

''ఒ.కె.... యింతకి మీ ఫోన్ నెంబర్ ఎంత...?''

''ఎనీ స్పెసిఫిక్ రింగ్‌టోన్?''

''ఎస్, హిందీ క్లాసిక్... సుహానా సఫర్ ఎ మోసమ్... ముకేష్ క్లాసిక్.... రేర్ కలక్షన్... చాలా లైట్ మ్యూజిక్... అందుకే వైబ్రేషన్ మోడ్లో వుంచా''

''సరే.. కంప్లైంట్ రాసివ్వండి....''

''ఇంతకీ సెల్‌ఫోన్‌కి సంబంధించి మీ దగ్గర పర్చేజ్ బిల్స్ వున్నాయా....?''

''యస్... కస్టమ్స్, ఎక్సైజ్... డ్యూటీస్‌తో సహా అన్ని బిల్స్ వున్నాయి.''

''ఇట్స్ గుడ్... కంప్లైంట్ రాసివ్వండి''

***

ఉదయం పది గంటలు.

సూర్యుడు తన ప్రతాపాన్ని జనం మీద చూపుతున్నాడు. వివిధ రకాలుగా ప్రజలు ఎండనుండి తమని తాము కాపాడుకుంటున్నారు.

ప్రకృతిని నియంత్రించే ఏ.సి.కారులోంచి దిగాడు డాక్టర్ శివప్రసాద్. డైరెక్టుగా తన రూమ్ వైపు కదిలాడు.

''శ్యామ్! కొత్త కేసులేమైనా వున్నాయా చూడటానికి?''

''లేవు సార్!''

''ఒ.కె. మన పేషంట్స్ ఎలా వున్నారు ఆర్ దే యింప్రూవింగ్?''

''యస్ సార్! సమ్ ఆఫ్ దెమ్ స్లోలీ...''

డాక్టర్ శివప్రసాద్ రౌండ్స్‌కి బయలుదేరాడు. శ్యామ్ అతడ్ని అనుసరించాడు. రోగులని శ్రద్ధగా పరిశీలిస్తూ అవసరమైన దగ్గర శ్యామ్‌కి సలహాలిస్తున్నాడు.

చూస్తే వళ్లు జలదరించేటట్టున్న పేషంట్ 202ని పరీక్షించీ, ''యితను కోలుకొనేందుకు ఇంకా కొన్ని రోజులు పడుతుంది. వుయ్ మస్ట్ టేక్ స్పెషల్ కేర్... గంట గంటకీ యితని పొజిషన్ మీద నాకు రిపోర్ట్ కావాలి...''

''ఒ.కె.సార్!'' అన్నాడు శ్యామ్.

తరువాత పేషంట్ 203 రూమ్‌కి యిద్దరూ వెళ్లారు.

పేషంట్ని పరీక్షించీ, ''ఐ థింక్ హీ రిక్వైర్స్ ఎనదర్ ట్వంటీఫోర్ అవర్స్ టు రికవర్ ... అన్నాడు డాక్టర్ శివప్రసాద్.

''మందులు మార్చండి. కీప్ ఎ క్లోజ్ వాచ్.''

''సరే!'' అన్నాడు శ్యామ్.

ఒక్కొక్కరిని పరీక్షిస్తూ రౌండ్స్‌ని ముగించాడు డాక్టర్ శివప్రసాద్.


***

మిట్ట మధ్యాహ్నం ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, కానిస్టేబుల్‌తో సహా హాస్పిటల్లో అడుగుపెట్టాడు. అక్కడి స్టాఫ్ వీరిని చూసి ఏదో మెడికో లీగల్ కేసు గురించి వచ్చారని అనుకున్నారు. కాని ఇన్‌స్పెక్టర్

## స్టంట్ మాస్టర్



**మ**న సినిమాల్లో వచ్చే యాక్షన్ సీన్స్‌ని రూపొందించేది విక్రమ్ ధర్మానే. యువ సినిమాలోని యాక్షన్ సీన్స్‌కి ధర్మా అవార్డు కొట్టేశాడు. ''యువ సినిమాలో క్లైమాక్స్ సీన్ నాకెంతో పేరు తెచ్చింది. కలకత్తా హుగ్లీ బ్రిడ్జిపై చిత్రీకరించారు దాన్ని. ఈ సీన్ చూసి అమితాబ్, రాణి ముఖర్జీ కూడా మెచ్చుకున్నారు'' అంటాడు విక్రమ్. *1978*లో స్టంట్‌మ్యాన్‌గా కెరీర్ ప్రారంభించిన విక్రమ్ ధర్మా *1986* నాటికి స్టంట్ డైరెక్టర యాడు. ఇప్పటి వరకూ *350* సినిమాలకి పని చేశాడు.




శ్రీనివాస్ వచ్చింది డాక్టర్ శివప్రసాద్ ఇచ్చిన కంప్లైంట్ గురించి ఎంక్వైరీ చేయడానికి.

"ఓయ్! డాక్టర్ శివప్రసాద్ వున్నారా?" అడిగాడు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, అక్కడి వార్డ్‌బోయ్‌తో.

"లేరు సార్!... ఆయన గంట క్రితమే ఏదో పని మీద బయటికి వెళ్లారు. మళ్లీ సాయంత్రం వస్తారు."

"ఒ.కె! ఇంతకీ ఆయన రూమ్ ఎక్కడ?"

"అదిగో అటు లెఫ్ట్ వైపు కార్నర్‌లో వున్న గదే సార్...." చెప్పడు వార్డ్‌బోయ్.

ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, కానిస్టేబుల్ని అక్కడే వుండమని తను మాత్రం ఆగది కేసి కదిలాడు.

డాక్టర్ శివప్రసాద్ రూమ్‌లో అతడి జూనియర్ శ్యామ్ వున్నాడు. ఇన్‌స్పెక్టర్ని చూస్తేనే మర్యాద కొద్ది లేచి షేక్‌హాండిచ్చి కూర్చోమని సీటు చూపించాడు. తాను ఎందుకొచ్చిందీ వివరించీ... హాస్పిటల్లో పనిచేసే నర్సులని, వార్డుబోయ్స్‌ని కలిసి మాట్లాడాలని, తనకి సహకరించమని చెప్పాడు శ్రీనివాస్.

"వాట్....! శివప్రసాద్ గారి సెల్ పోయిందా?"... అప్పుడే విషయం తెలుసుకున్న శ్యామ్ ఆశ్చర్యపోతూ అన్నాడు.

"ఇట్స్ ఏన్ ఎక్స్పెన్సీవ్ పీస్..." మళ్లీ తనే అన్నాడు శ్యామ్.

అక్కడి నర్సులూ... వార్డు బాయ్సు ఒకరి తరువాత ఒక్కొక్కరే వచ్చి ఇన్‌స్పెక్టర్ని కలిసారు. అతడడిగిన ప్రశ్నలకి సమాధానమిచ్చారు. ఇన్‌స్పెక్టర్ వారితో అవసరమైతే మళ్లీ రావలసి వుంటుందని చెప్పి పంపేసాడు.

ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, తన కానిస్టేబుల్ని పిలిచి ఏం చెయ్యాలో చెప్పి పంపాడు.

"మిస్టర్ శ్యామ్! మీ డాక్టర్ రీసెంటుగా టేకప్ చేసిన కేసు వివరాలూ... పేషంట్స్‌ని... చూడొచ్చా?"

"యస్... యుకెన్ సీ... కానీ మీరు అనవసరంగా అనుమానిస్తున్నారేమో...?"

"నో... నాట్ లైక్ దట్ ఏమైనా ఉపయోగపడే సమాచారం దొరుకుతుందేమోనని..."

"అయినా నాదొక ప్రశ్న... ఎక్కడ పోయిందో ఖచ్చితంగా తెలియనప్పుడు యిక్కడ యింత ఎంక్వైరీ అవసరమా..." అన్నాడు శ్యామ్.

"యస్... అఫ్‌కోర్స్... శివప్రసాద్ గారికి యిక్కడి వారిపైనే అనుమానం. అందుకే మా ఇన్వెస్టిగేషన్ యిక్కడి నుండే మొదలుపెడుతున్నాం."

'ఒ.కె. కమాన్ ఇన్‌స్పెక్టర్...' అంటూ శివప్రసాద్ ట్రీట్ చేస్తున్న పేషంట్స్ ఒక్కొక్కరి దగ్గరికి తీసుకుని వెళ్లాడు శ్యామ్.

"ఇంతకీ నేనెలా యిది కనిపెట్టానని మీకు అనుమానం రావొచ్చు... మా కానిస్టేబుల్ని బయటినుండి మీ నెంబరుకి ఫోన్ చెయ్యమని నేను మీవారినందరినీ గమనించాను. మీ సెల్‌ఫోన్ వైబ్రేషన్ మోడ్లో వుండబట్టి, మా కానిస్టేబుల్ మీ నెంబరుకి ఫోన్ చేసినప్పుడల్లా పేషంట్ 203 కడుపునొప్పితో విలవిల కొట్టుకోవడం నా దృష్టిని ఆకర్షించింది. దాంతో తీగలాగితే డొంకంతా కదిలింది. ఎక్స్-రే తీయించీ, ధృవీకరించుకున్నా."

"పేషంట్ 201... ఏక్సిడెంట్‌లో బలమైన దెబ్బలు తగిలాయి, సర్జరీ అయింది. పేషంట్ 202.. బర్నింగ్ కేస్... పేషెంట్ 203... నిన్ననే అపెండిసైటిస్ ఆపరేషన్ చేసారు డాక్టర్... యిలా చూపిస్తూ పోయాడు శ్యామ్.

ఒక్కొక్క పేషంట్‌ని పరిశీలించాడు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్.

మరో పది నిమిషాలు పేషంట్స్‌ని పలకరిస్తూ వారితో మాట్లాడుతూ వారిని నిశితంగా గమనించాడు.

***

సాయంత్రం ఆరు గంటలు.

ఉదయం నుంచీ తన ఉధృతాన్ని చూపిన సూర్యుడు జనుల మీద జాలితో ఈ రోజుకి చాలని పడమర కొండలలో కొలువుతీరాడు.

డాక్టర్ శివప్రసాద్ యింటి వద్ద ఆఫీస్ రూమ్‌లో కూర్చుని పేషంట్ రిపోర్ట్‌లని ఏకాగ్రతతో పరిశీలిస్తున్నాడు.

"మే ఐ కమిన్... డాక్టర్?", అంటూ డోర్ నాక్ చేసాడు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్.

"యస్... కమిన్" అంటూ తలెత్తి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌ని చూసి-

"ఓ... ఇన్‌స్పెక్టర్... ప్లీజ్ కమ్... టేక్ యువర్ సీట్..."

"థాంక్యూ..."

"ఫోన్ చేస్తే నేనే మిమ్మల్ని కలిసుండే వాడిని కదా... ఎనీ ప్రోగ్రెస్ అబౌట్ మై కంప్లైంట్..."

"ఆఁ... మా యిన్వెస్టిగేషన్ పూర్తయింది..."

"ఈజ్ యిట్?"

"యస్... మీ సెల్ ఫోన్ దొరికింది.."

"ఆఁ ... దొరికిందా.. థాంక్ గాడ్..." ఆ మాటల్లో గొప్ప రిలీఫ్ ధ్వనించింది.

"యింతకీ ఎవరా దొంగ?...." ఆత్రుతగా అడిగాడు డాక్టర్ శివప్రసాద్.

"ఆ సెల్ ఫోన్ దొంగ... మీరే!" అన్నాడు కూల్‌గా ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్.

"వాట్...? ఆర్ యూ జోకింగ్?..." సీటులోంచి టక్కున లేచి నుంచుని అన్నాడు డాక్టర్ శివప్రసాద్.

"నో... అయామ్ సీరియస్.. యు ఆర్ ద కల్ప్రిట్ ..."

"అంటే... సెల్‌ఫోన్ నా దగ్గరే పెట్టుకుని, మీతో పరాచకాలకి తప్పుడు కంప్లైంట్ యిచ్చాననా మీ ఉద్దేశం...?" కోపంగా అన్నాడు శివప్రసాద్.

"నేనలా అన్లేదే..."

"మరి మీ మాటల్లో ఉద్దేశం...?"

"అజాగ్రత్తవల్లో లేక మతిమరపో... ఆపరేషన్ చేస్తూ పేషంట్ 203 కడుపులో సెల్‌ఫోన్ పెట్టి కుట్లు వేసేసారు..." పచ్చి నిజం బయటపెట్టాడు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్.

"వాట్..!" డాక్టర్ శివప్రసాద్ గొంతు గోడలని చీల్చుకుని వచ్చిందా ముక్క.

"ఇంతకీ నేనెలా యిది కనిపెట్టానని మీకు అనుమానం రావొచ్చు... మా కానిస్టేబుల్ని బయటి నుండి మీ నెంబరుకి ఫోన్ చెయ్యమని నేను మీవారినందరినీ గమనించాను. మీ సెల్‌ఫోన్ వైబ్రేషన్ మోడ్లో వుండబట్టి, మా కానిస్టేబుల్ మీ నెంబరుకి ఫోన్ చేసినప్పుడల్లా పేషంట్ 203 కడుపునొప్పితో విలవిల కొట్టుకోవడం నా దృష్టిని ఆకర్షించింది. దాంతో తీగలాగితే డొంకంతా కదిలింది. ఎక్స్-రే తీయించీ, ధృవీకరించుకున్నా."

"బై ద వే యూ ఆర్ అండర్ అరెస్ట్...."

★